www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

బుధవారం 22 -07- 2026
సంపుటి: 2 సంచిక: 86

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS | పేజీలు : 06 | వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com



2వ పేజీలో...

### ఎడ్యుకేషన్ హబ్ పనులను

# వేగవంతం చేయాలి

**భూములు కోల్పోయిన రైతులకు వారంలోగా పట్టాలు ఇవ్వాలి ..... సీఎం రేవంత్ రెడ్డి**

**వికారాబాద్ 21:** వికారాబాద్ జిల్లా హకీంపేటలో ఎడ్యుకేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటినుంచి ప్రతి నెలా పనుల పురోగతిని తనిఖీ చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి ఎడ్యుకేషన్ హబ్కు సంబంధించి ఆయా విద్యా సంస్థల భవన నిర్మాణాలను, ఆ ప్రాంత అభివృద్ధి ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్లో భాగంగా నిర్మిస్తున్న ఇంజనీరింగ్, మెడికల్, నర్సింగ్, వెటర్నరీ



### ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్

# నాయుకుల ధర్నా

**జంతర్మంతర్ ఆందోళన కారులపై లాఠీఛార్జికు నిరసన ప్రధానిమోడి రాజీనామా చేయాలన్న రాహుల్గాంధీ**

**న్యూఢిల్లీ, జూలై21:** భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్ల వేసుకుని నిరసన తెలిపారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు



## సీఎం రేవంత్రెడ్డి వార్నింగ్ ఎమ్మెల్యేల అలర్ట్

**ఆగస్ట్ 3వరకు నియోజకవర్గాలకు పరిమితం కావాలని దిశానిర్దేశం**

**హైదరాబాద్ 21:** ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కాంగ్రెస్ నేతలను ఆదేశించారు. ఈ క్రమంలో సీఎం వార్నింగ్తో ఎమ్మెల్యేలు అప్రమత్తం అయ్యారు. ఆగస్ట్ 3 వరకు నియోజకవర్గాలకు పరిమితం కావాలని దిశానిర్దేశం చేశారు. సీఎం ఆదేశాలతో నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలు వెళ్లారు. ఆదివారం సాయంత్రం నుంచి 'సర్'కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారు. 21 నియోజకవర్గాల్లో 'సర్'పనితీరు బాగాలేదని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. నాలుగు నియోజకవర్గాల్లో 'సర్'కార్యక్రమాలు ప్రారంభించలేదని రిపోర్ట్లో వెల్లడైందని పేర్కొన్నారు. ఈనెల 30న మరోసారి'సర్'పై రివ్యూ చేస్తామని తెలిపారు. ఆలోపు నేతలు పనితీరు మార్చుకోవాలని సీఎం రేవంత్రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.




## ఎల్ నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

**ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం, వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి హన్మకొండ కలెక్టరేట్లో సమీక్షించిన మంత్రి పొంగులేటి**

2వ పేజీలో...

**హన్మకోండ,జూలై21:** రాష్ట్రంలో ఎల్నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ




## పార్లమెంట్లో ప్రతిపక్ష నేతలకు సమాధానం ఇవ్వరా

**కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి చామల**

**న్యూఢిల్లీ, జూలై21:** పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు అడిగిన అంశాలకు కేంద్రం ఎందుకు సమాధానం చెప్పట్లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీజేపీ పార్టీ మద్దతుదారు, కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడారు. ర్యాలీ



### హైకోర్టులో హైడ్రా కమిషనరు

# చేదు అనుభవం

2వ పేజీలో...

**గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని సెక్యూరిటీ సూచన రంగనాథ్ వ్యవహార శైలిపై హైకోర్టు ఆగ్రహం**

**హైదరాబాద్,జూలై21:** హైడ్రా కమిషనర్ రంగనాథ్కు హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. వీఐపీలు ప్రవేశించే గేట్ నంబర్ 6 నుంచి కాకుండా, సామాన్య ప్రజలు ప్రవేశించే గేట్ నంబర్ 4 నుండి వెళ్లాలని రంగనాథ్ కు సెక్యూరిటీ సిబ్బంది



### కాంగ్రెస్ తెచ్చిన కరువుతో

# రైతులు అల్లాడుతున్నారు

**కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్ ... కేటీఆర్**

2వ పేజీలో...

- **కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున అందజేత**
- **రెండున్నర నెలలు గడిచినా రైతుల కుటుంబాలకు అందని సాయం**
- **బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** ఒక్క రైతులకే కాకుండా అన్ని వర్గాలకి హామీలిచ్చి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. యువతకు యువత డిక్లరేషన్ పేరిట చేసిన మోసం పైన యువసంగ్రామ సదస్సు తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాం. అక్కడ వచ్చిన యువత కాంగ్రెస్ ప్రభుత్వంని ముఖ్యంగా రేవంత్ రెడ్డిని ఎండగట్టారు. యువత చేతికి రేవంత్ రెడ్డి దొరికితే పొట్టు పొట్టు కొట్టేటట్టు ఉన్నారు. తెలంగాణలో మళ్లీ రైతు ప్రభుత్వం రావాలి అంటే కాంగ్రెస్ నాయకులను ఉరికించి తరమాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నాడె లక్సెట్టిపేట లోని శ్రీ వాసవి గార్డెన్స్ లో జరిగిన రైతు సదస్సులో అయన పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అప్పుడే తెలంగాణలో కేసీఆర్ రి ఆధ్వర్యంలో రైతు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది. తెలంగాణ యువత, రైతన్నలు కలిసి కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ నాయకులు బయటికి కూడా రాలేరు. ఇప్పటికే 31 నెలలు అన్ని వర్గాలను మోసపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇక మిగిలింది 29 నెలలు మాత్రమే. ఇప్పటికే కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిపోయింది. మంచిర్యాల ఎమ్మెల్యే మంచి పనులు చేయాలి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. కానీ మా పార్టీ నేతలను ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదు. మంచిర్యాలలో పార్టీ శ్రేణులను




## ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయండి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి,**

**హైదరాబాద్,జూలై 21:** రాష్ట్రంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SpexÜJI m“_e“‹Ü\e Fe\Ü‹Üú“`SmF) ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు..గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..! ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారమ్స్ లను ఆన్ లైన్ లో సమర్పించిట్లయితే హార్డ్ కాపీ కోసం బిఎల్ఒలు ఓటర్లను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఎన్యుమరేసన్ ఫారమ్స్ సమర్పించేటప్పుడు ఆధార్ కార్డు తప్పనిసరి అని చెప్పొద్దని, ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారమ్స్ లను



2వ పేజీలో...

### అంగరంగ వైభవంగా బల్కంపేట

## ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

**హైదరాబాద్ 21:** ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ భక్తులు,పుర ప్రముఖులు అధిక సంఖ్యలో అమ్మ వారి కళ్యాణాన్ని తిలకించారు. బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తిలకించారు. తదుపరి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు, కొండా సురేఖ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కుటుంబ సభ్యులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, శాసనసభ్యులు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ ల రాకతో దేవాదాయ శాఖ అధికారులు



2వ పేజీలో...

### ముడి పొగాకుపై జీఎస్టీ 40 శాతం

# నుంచి 28 శాతానికి తగ్గించాలి

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను కలిసి వినతిపత్రం అందజేసిన ఏపీ మంత్రులు, ఎంపీల బృందం**

**న్యూఢిల్లీ, జూలై 21:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలిసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని పార్లమెంట్ లో కలిసి ముడి పొగాకు (ఊూౖ 2401)పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (ఊూౖ 2401)కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఈఅం పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

మొదటిపేజీ తరువాయి...

ఆలయ మర్యాదలతో గౌరవ స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అమ్మ వారి కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులు, పుర ప్రజలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించడం జరిగింది.దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ సాయిబాబా,కళ్యాణ మహోత్సవ నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. త్రాగునీరు విద్యుత్ నిరంతరంగా ఏర్పాటు చేపట్టారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అమ్మవారి కళ్యాణం తికలించేలా, దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేపట్టారు. కళ్యాణం తదుపరి కూడా అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా,డిసిపి ట్రాఫిక్ కాజల్ సింగ్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఈవో వినోద్ రెడ్డి, విద్యుత్ జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్, మెడికల్, రెవెన్యూ, దేవాదాయ శాఖ, పోలీస్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు

మొదటిపేజీ తరువాయి...

ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పేరు రాసి పెట్టుకోండి. అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులను, అధికారులను వేధించిన వారిని వదిలిపెట్టేదే లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు ప్రజల కోసం పని చేయాలి కాంగ్రెస్ కోసం కాదు. ఈ దుర్మార్గపు రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడకండి లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు అవుతాయి. యువత ఏ విధంగా తిరగబడిందో దేశ రాజధానిలో చూస్తున్నాము. ఢిల్లీలో వేల మంది పిల్లలు పార్లమెంట్ దగ్గర నిలబడి కేంద్రాన్ని గడగడలాడించిరో చూస్తూ ఉన్న చూసాము. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది. యువత ఆకాంక్షలను పట్టించుకోకుంటే తెలంగాణ ఉద్యమ కాలంలో మాదిరి ఉవ్వెత్తున ఎగిసి పడుతుంది. కాంగ్రెస్, బీజేపీలను తన్ని తరిముతుందని అన్నారు.ఉడుకు నెత్తురుతో యువత కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి తిరగబడే రోజు దగ్గరలో ఉన్నది. యువత, రైతన్నలు తిరగబడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయటికి తిరగలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయక నిర్లక్ష్యం చేయడంతో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగాలని బి.ఆర్.ఎస్ 8 గంటలు ధర్నా



చేసినా ప్రభుత్వం మనసు కరగలేదు. రెండున్నర నెలలు గడిచిన రైతు కుటుంబాలను ఆదుకునే సోయి ప్రభుత్వానికి లేదు. కిరాతకమైన ప్రభుత్వం రాష్ట్రంలో పాలిస్తుంది. షాపులో దొరికే యూరియాను యాప్ ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఓటేసిన పాపనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాటేస్తుంది. కరువుకి పరిష్కారమైన కాళేశ్వరంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కాళేశ్వరంలో పంపులు ఆన్ చేస్తే ఎల్లంపల్లికి నీళ్లొచ్చే అవకాశం ఉంది. కన్నెపల్లి వద్ద 94ఎ ఎత్తులో నీరు పారుతున్నాయి... అన్నారం సిందిళ్ళ మెడిగడ్డ బ్యారేజీలు సమన్వయంతో నడిపిస్తే రోజుకు 3టీఎంసీల ఎత్తిపోయవచ్చు. రెండు పిల్లర్లు కుంగితే.. 36 నెలల్లో ఎందుకు రిపైర్ చేయడం లేదని రైతులు నిలదీస్తున్నారని మండిపడ్డారు.

## ఆగస్టు 18 నుండి 27 వరకు తీజ్ ఉత్సవాలు నిర్వహించాలి - గోర్ సేన

## బంజారా సంస్కృతిని కాపాడాలని, తీజ్ పండగకు సెలవు ప్రకటించాలని డిమాండ్

**హనుమకొండ, జూలై 21:** గోర్ సిక్వాడి, గోర్ సేన భారత్, తెలంగాణ కమిటీల పిలుపుమేరకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా గోర్ సేన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గోర్ సేన అధ్యక్షులు మాలోతు చిట్టిబాబు నాయక్ మాట్లాడుతూ.. భారత దేశంలోని దాదాపు 12 కోట్ల మంది సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పండగను అన్ని తండాలలో, నగరాలలో ఘనంగా జరుపుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీజ్ పండగ నాడు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.గోర్ సేన అధ్యక్షులు సభవట్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గోర్ బంజారాలు శ్రావణమాసం ఆగస్టు 18 నుండి 27 వరకు తీజ్ పండగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ అనేది సింధు నాగరికతకు ముందు



నుండే బంజారాల వారసత్వ సంపదగా వస్తోందని అన్నారు. తొమ్మిది రోజులపాటు గోధుమ మొక్కలకు పెళ్లికాని యువతులు నీరు పోస్తూ, గోధుమ గడ్డి ఏపుగా పెరిగితే పంటలు కూడా అదేవిధంగా బాగా పండుతాయని నమ్ముతారని చెప్పారు. చివరి రోజున సేవాల్ మహారాజ్ కు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించి, మేరమా యాడికి పూజలు చేస్తామన్నారు

## ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ మెరుపు ధర్నా

మొదటి పేజీ తరువాయి

నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్కు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్లో చర్చకు అంగీకరించలేదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మార్చ్ సందర్భంగా ఢిల్లీ పోలీసులు విద్యార్థులు, నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. విద్యార్థులపై అణచివేతకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు కాంగ్రెస్ నాయకులు లోకకళ్యాణ్ మార్గ్ లోని ప్రధాని నివాసం ముందు ధర్నాకు దిగారు. ఈ ధర్నాలో పవన్ ఖేరా, పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షులు అమరీందర్ సింగ్ రాజా వారింగ్, దీపేందర్ హూడా, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల్ని బీజేపీ ప్రభుత్వం క్రూరంగా హింసించిందని, కానీ బాధ్యత వహించడానికి, పార్లమెంట్లో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ నేతల ధర్నాతో ఒక్కసారిగా ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ కాంగ్రెస్ ధర్నా చేస్తున్న ప్రదేశానికి చేరుకుని రాహుల్ గాంధీతో చర్చిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ప్రాంతాన్ని వెంటనే ఖాళీ చేయాలని రాహుల్ గాంధీకి నచ్చచెప్పేలా ప్రయత్నిస్తున్నారు. రాహుల్తో పాటు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో చర్చించారు. మరోవైపు, కాంగ్రెస్ శ్రేణులు రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.

## ఎల్ నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి...

సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పశుసంవర్ధక రంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు.

## అతివేగంగా, పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపు ప్రజలను ఇబ్బందులు పెడితే సహించం

### - యువత ఆదర్శంగా ఉంటూ ప్రమాదాలకు దూరంగా ఉండాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ

**కోదాడ21:** నిబంధనలకు విరుద్ధంగా బైక్‌ల సైలెన్సర్లు మార్చి, అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వాహనదారులపై కోదాడ పట్టణ, కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. సైలెన్సర్ లు మార్చి అధిక శబ్దంతో పట్టణంలో ఇష్టారాజ్యంగా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం స్పెషల్ నిర్వహించారని ఎస్పి నరసింహ తెలిపినారు, ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా సీజ్ చేసిన 40 మోడిఫైడ్ సైలెన్సర్లను మంగళవారం పోలీసులు రోడ్డు రోలర్‌తో తొ?క్కించి ధ్వంసం చేశారు. కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. మితిమీరిన శబ్దాలు చేస్తూ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ సైలెన్సర్లను మాత్రమే వాడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే



వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. పట్టణంలో ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్లో ప్రతిపక్ష నేతలకు సమాధానం ఇవ్వరా

మొదటిపేజీ తరువాయి...




సందర్భంగా సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని అన్నారు. ఈ ఘటనలో పలువురు సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని వెల్లడించారు. ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో సీజేపీ కార్యకర్తలను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో కలిసి పరామర్శించినట్లు ఎంపీ చామల చెప్పుకొచ్చారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్తో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఎంపీ చామల నిలదీశారు. ప్రధాని మోదీని మూడోసారి ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించే దిశగా ఎందుకు ముందుకు పోవట్లేదని నిలదీశారు. రైతులు హరియాణాలో ఆందోళన చేస్తున్నారని, వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.


## కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు సన్మానం



**జమ్మికుంట 21:** మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రానికి వన మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బుకే అందించడం జరిగింది. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గొడిశాల పరమేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి,గుండారపు సాయి, తదితరులు పాల్గొన్నారు..

## ఎడ్యుకేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి...



కాలేజీలు, ఫిజియో థెరఫీ పారా మెడికల్ కాలేజీలు, సంబంధిత హాస్టళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎడ్యుకేషన్ హబ్లో ప్రతి ప్రాజెక్టుకు సంబంధించి నెలవారీ పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతీ నెలా పనుల పురోగతిపై తనిఖీ చేయడమే కాకుండా ఒక రోజు సైట్లోనే బస చేస్తానని చెప్పారు.పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అలాంటి వారిని సస్పెండ్ చేయడానికి వెనుకాడొద్దని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపులో జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే వారంలోగా ప్లాట్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## హైకోర్టులో హైడ్రా కమిషనరు చేదు అనుభవం

మొదటిపేజీ తరువాయి...

సూచించారు. దీంతో గేట్ నంబర్ 4 వద్ద సామాన్య ప్రజలు వాహనాలు పార్క్ చేసే స్థలంలో కారు పార్క్ చేసి, అక్కడి నుండి నడుచుకుంటూ కోర్టులోకి వెళ్లారు. కాగా, ప్రైవేట్ ఆస్తి వివాదంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని వ్యాఖ్యానించింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడం వెనుక కారణమేమిటని నిలదీసింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని లెకచేయకుండా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన అలవాటుగా మారిందా? కోర్టు ధికరణనే పరిపాటిగా మార్చుకున్నారా? అంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకటి కాదు, రెండు కాదు, ఒకే అంశంపై మూడు కోర్టు ధికరణ పిటిషన్లు దాఖలవుతున్నా యంటే కోర్టు ఉత్తర్వుల పట్ల ఎంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతున్న దని ఘాటుగా వ్యాఖ్యానించింది. కోర్టుల పట్ల ఎంత గౌరవం ఉన్నదో ఈ పరిణామాలే చెప్తున్నాయని పేరొంది. ఇకడ బాధితుడు పిటిషనర్ కాదని, స్వయంగా కోర్టేనని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వులను ధికరించడం ఎంతమాత్రం సహించబోమని రంగనాథ్కు తేల్చిచెప్పింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వాధికారులైనా చట్టానికి అతీతులు కాదని స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పకనపెట్టి ప్రైవేటు భూముల్లోకి వెళ్లడం ఏ చట్టం ప్రకారం సమర్థనీ యమని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలో అడుగు పెట్టరాదన్న ప్రాథమిక సూత్రం తెలియదా అని నిలదీసింది. ప్రభుత్వ భూమిని రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు చేశారని ప్రశ్నించింది

## ముడి పొగాకుపై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి...

లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి...




సమర్పించేందుకు అవసరమైన సహాయాన్ని అందించి, వారి ఫిర్యాదులను పరిష్కరించాలని తెలిపారు. అలాగే ఓటరు జాబితాల్లో వీవీఐపి, వీఐపి ఓటర్ల పేర్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాజకీయపార్టీలతో నిర్వహించే సమావేశాల్లో పారదర్శకత పాటిస్తూ, సంబంధిత వివరాలను నమోదు చేయాలని, పట్టణ ప్రాంతాలు, పురోగతి తక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ వారంలోగా ప్రతి జిల్లాలో ఎన్యుమరేషన్ ప్రక్రియ 90శాతం పూర్తయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆయన ఆదేశించారు. అలాగే నోమ్యాపింగ్ కేటగిరీలో ఉన్న ఓటర్లను పూర్తిస్థాయిలో ధృవీకరించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత ఎన్నికల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్. వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఎఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి జి.ఎస్. చారిలు, తదితరుల పాల్గొన్నారు.

జననినాదం
బుధవారం 22 జూలై2026

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతులు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ, లక్షెట్టిపేట, దండేపల్లి మండలం కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు, వసతి, భోజనశాల, వంటశాల, త్రాగునీటి వసతులు, విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యత, విద్యాబోధన, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి బోధన, వసతులు, భోజన నాణ్యత, వసతిగృహ సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంపుపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, స్కూల్ కాంప్లెక్స్ తదితర పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలు, వసతి గృహాలు, గ్రామాలలో పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా చూసి, క్లోరినేషన్ చేసిన సురక్షిత నీటిని ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. హాజీపూర్ మండల కర్ణమామిడి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో మురుగు కాలువల నిర్వహణ, పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని, వర్షాకాలంలో కూలిపోయే ప్రమాదంలో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అవసరమైతే ఆయా కుటుంబాలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లక్షెట్‌పేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సందర్శనలో పాఠశాల పరిసర ప్రాంతాలలో వీధి దీపాలు పనిచేయడం లేదని గుర్తించి, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను పిలిపించి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ కమిషనర్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల పంచాయతీ అధికారి సుమన్, మండల విద్యాధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బంజారా భవనానికి 2 ఎకరాల స్థలం కేటాయించాలి

## కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బంజారా సంఘం



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 21:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి బంజారా భవనం నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించాలని బంజారా సంఘ నాయకులు కలెక్టర్ కె. హరితకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో 10 గుంటల స్థలాన్ని కేటాయించినప్పటికీ అది భవన నిర్మాణానికి సరిపోవడం లేదన్నారు. బంజారా సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కనీసం రెండు ఎకరాల భూమిని మంజూరు చేయాలని కోరారు. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు రాథోడ్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను సొంత భవనం లేక ప్రతి సంవత్సరం బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బంజారా సమాజానికి శాశ్వత భవనం అవసరమని, వచ్చే ఏడాది జయంతి నాటికి భవన నిర్మాణం పూర్తయ్యేలా భూమి కేటాయించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్, మాజీ సర్పంచ్ రాథోడ్ శేషారావు, సర్పంచ్‌లు జాటోత్ ఉమేష్, రాథోడ్ బల్వంత్ నాయక్, జాటోత్ రాజు నాయక్, జాటోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్‌లో 83.68% పూర్తి

## 25లోగా వంద శాతం పూర్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 21:** జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 83.68 శాతం పూర్తయిందని కలెక్టర్ కె. హరిత తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా వంద శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, డీఆర్వో దాసరి వేణుతో కలిసి పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఏఎస్‌డీ (గైర్హాజరు, మృతులు, డూప్లికేట్ ఓటర్లు) జాబితా తయారీ ప్రక్రియ కూడా వేగంగా కొనసాగుతోందన్నారు. ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, రాజకీయ పార్టీల సహకారంతో బూత్ స్థాయి అధికారుల ద్వారా 100 శాతం ఫారాలు సేకరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందిన ప్రతి ఫారాన్ని వెంటనే డిజిటలైజ్ చేస్తూ గడువులోగా ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని పేర్కొంటూ, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. చనిపోయినవారు, గ్రామం విడిచి వెళ్లినవారు, రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను గుర్తించి ప్రత్యేక జాబితాలు సిద్ధం చేయాలని, రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎన్యుమరేషన్‌కు ఆధార్ కార్డు తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలపట్టిక ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిశీలించాలని తెలిపారు. అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యువరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సమన్వయంతో ప్రక్రియ వేగవంతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి అదనపు కార్యదర్శి ఇలంబర్తి, శాంతి భద్రతల అధికారులు, రవాణా, రహదారి భవనాలు, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, రవాణా, రహదారులు భవనాల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతి నెల నిర్వహించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి భద్రతా పరమైన-- చర్యలు తీసుకుంటున్నామని, రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జోడేఘాట్‌లో కొమురం భీంకు సుగుణ నివాళి

## పోరు గ్రామాల్లో సర్ ప్రక్రియపై సమీక్ష



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి జూలై 21:** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మంగళవారం కెరమెరి మండలంలోని పోరు గ్రామాల్లో పర్యటించారు. జోడేఘాట్‌లో ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించిన ఆమె, జల్--జంగల్--జమీన్ కోసం పోరాడిన అమర వీరుడు కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జోడేఘాట్, పట్నాపూర్, బాబెఝరి, కొలాంగూడ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, బీఎల్ఏ ఇన్‌చార్జీలతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ, ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన ఓటరును గుర్తించి, వారి వివరాలను పరిశీలిస్తూ సర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ప్రజలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ నాయకులు ప్రజల మధ్యే ఉండి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని సుగుణక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిర, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజీద్ దేశ్ ముఖ్, సుజాయిత్ ఖాన్, దండుగుల వెంకటేశం, ఆయూబ్ ఖాన్, రాజేశ్వర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శంభజిగూడలో పారిశుధ్య పనులు



**జన నినాదం, జైనూర్ 21**: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జామీని గ్రామపంచాయతీ పరిధిలోని శంభజిగూడలో పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగించడంతో పాటు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను శుభ్రం చేశారు. పనులను స్థానిక వార్డు సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాంత్, చోలే శ్యాం, చోలే వశిష్ఠ్, అమృత్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్**



**కరీంనగర్21:** జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు, రవాణా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు సమన్వయంతో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. జిల్లా రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్.ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం "రైట్ ఆఫ్ వే" మార్గం వెంబడి కొత్తగా ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు అనుమతించరాదని, మునిసిపల్, ట్రేడ్ లైసెన్స్ వంటివి "రైట్ ఆఫ్ వే" వెలుపల ఏర్పాటు చేయకుండా చూడాలని, ఎలాంటి కొత్త అనుమతులూ ఇవ్వరాదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు పరిశీలించేందుకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రోన్ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు భద్రత చర్యలకు అవసరమైన నిధులు కేటాయిస్తామని అన్నారు. జాతీయ రహదారుల వెంట గట్టి నిఘా, పెట్రోలింగ్, అక్రమ పార్కింగ్ వంటి అంశాలను పర్యవేక్షించాలని పోలీస్, రవాణా, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పెట్రోలింగ్ కోసం పోలీస్ రవాణా శాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక హైవే నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు వంటివి పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్, స్పీడ్ ఎన్ ఫోర్స్ మెంట్ కెమెరాలు, మెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక సంకేతాలు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వాహన డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం సమీప ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను పరిశీలించాలని, లేని చోట్ల అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు.

## సాదా బైనమా, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

**క్షేత్రస్థాయిలో పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలని**
**సూచన కలెక్టర్ కె. హరిత**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 21:** సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి జూమ్ ద్వారా ఆసిఫాబాద్, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి కింద వచ్చే ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సాదా బైనమాల క్రమబద్ధీకరణకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులు పలు మండలాల్లో ఇంకా పెండింగ్‌లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్.. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని సూచించారు.ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీలోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌తో పాటు ఏఎస్‌డీ (ూూణ) జాబితా తయారీని కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమీక్ష సమావేశంలో రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్‌రావు, చెన్నూరి కిష్టయ్య, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో నిర్లక్ష్యానికి తావులేదు

**హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి.. నాణ్యమైన ఆహారమే అందించాలి**
**గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 21:** గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జాదవ్ అంబాజీ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ అధికారులు, ఎస్‌సీఆర్‌పీల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 52 ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి అధికారి బాధ్యతని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉంటూ విద్యార్థుల చదువు, ఆరోగ్యం, క్రమశిక్షణ, భద్రతను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో హెచ్‌ఎఫ్‌ఎల్‌ఎన్, లీప్ కార్యక్రమాలను శాతం వంద విజయవంతం చేయాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించి సిలబస్‌ను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. జీసీసీ ద్వారా సరఫరా అయ్యే బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించిన తర్వాతే స్వీకరించాలని, నాసిరకం సరుకులను తిరస్కరించాలని తెలిపారు. వసతి గృహాల్లోకి బయటి ఆహార పదార్థాలను అనుమతించవద్దని, వంటశాలలు, భోజనశాలలు, హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీఎంఆర్సీ ఏసీఎంఓ పూర్కా ఉద్ధవ్, జిల్లా క్రీడల అధికారి మడావి శేఖు, జీసీడీఓ కె. శకుంతల, ఏటీడీఓలు భాస్కర్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీలో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం.

**ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు.**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ఆదేశాల మేరకు మంగళవారం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ దిశా నిర్దేశంలో జరిగిన ఈ కార్యక్రమానికి డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ భూమి నుంచి బొగ్గు తీయడమే కాకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దేశ, రాష్ట్ర అవసరాలకు బొగ్గు, విద్యుత్ సరఫరా చేస్తోందని తెలిపారు. బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గించేందుకు పర్యావరణహిత చర్యగా ఏటా సింగరేణి సంస్థ పని ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగానే మెగా ప్లాంటేషన్ ప్రోగ్రాం చేపట్టామని,దీని ద్వారా పర్యావరణం కొంత మేర సమతుల్యం అవుతుందని వివరించారు. అనంతరం డైరెక్టర్ వెంకటేశ్వర్లు,వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో ప్లాంటు ఈడీ సీహెచ్ చిరంజీవి, జీఎం ఎస్టీపీపీ ఎం. నరసింహారావు, జీఎం పీసీఎస్ మదన్ మోహన్, ఏజీఎం ఈ అండ్ ఎం సూర్యనారాయణ రాజు, ఏజీఎం ఓ అండ్ ఎం వీవీ సుధాకర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ బి. శ్రీధర్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా, 1ఇ800వీఔ ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్, డీజీఎం ఎన్విరాన్‌మెంట్ వాసుదేవ మూర్తి, పర్సనల్ విభాగాధిపతి ఎస్వీ రాజేశ్వర్ రావు, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైభవంగా గోరింటాకు వేడుకలుపాల్గొన్న బీజేపీ నేతలు



**గోదావరిఖని 21:** శ్రీ లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీలో అత్యంత వైభవంగా నిర్వహించిన గోరింటాకు వేడుకలు మహిళల సందడి, సంప్రదాయ కళా వైభవంతో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి గోరింటాకు పెట్టించుకొని, వారి ఆనందోత్సాహాల్లో భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మహిళల చేతుల మీదుగా తరతరాలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. గోరింటాకు వంటి సాంప్రదాయ వేడుకలు మహిళల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఐక్యతను పెంపొందించడమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఆధునిక జీవనశైలిలో కూడా మన సంప్రదాయాలను కాపాడుకుంటూ యువతకు వాటి గొప్పతనాన్ని పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మహిళలతో కలిసి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, సంప్రదాయ గీతాలు, వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ అలరించారు. మహిళలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. మహిళలు ఆమెకు ఘన స్వాగతం పలికి జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వీణ, బైరి శ్రీదేవి, గడ్డం ధనశ్రీ, వంగల స్వాతి, బి. శ్రీలత, తాజంపురం సంధ్యారాణి, జక్కన రాజమణి, రమ్య, రాధిక, సాయి ప్రియ, భైరభట్ల సారథి, ఓదెల పద్మావతి, నడిపెల్లి అంజలి, కొక్కుల అనిత, దేవునూరి స్వప్నతో పాటు మార్కండేయ కాలనీకి చెందిన మహిళలు, యువతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయాలి

**ప్రభుత్వ లక్ష్యాన్నిసాధించాలి**
**ఇందిరమ్మ ఇండ్లలో స్థాయిల వారీగా పురోగతి ఉండాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**ఏఈలు, ఎంపీడీఓలు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల 21:** జిల్లావ్యాప్తంగా నీటి సంరక్షణ పనులు ముమ్మరంగా చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ జలసిరి, ఇందిరమ్మ ఇండ్ల పై హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలు, పంటల సాగు, తాగునీరు, భూగర్భ జలాల వృద్ధి కోసం వర్షం నీటిని ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ జలసిరి కింద జల సంరక్షణ కోసం చేపట్టనున్న పనులు, లాభాలపై టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇంకుడు గుంతలు, పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్), బోరు బావుల రీచార్జ్ పనులు జిల్లాలోని మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టి.. పూర్తి చేయాలని ఆదేశించారు. ఫాం పాండ్స్ తో రైతుల పొలాల్లో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, ఎన్నో లాభాలు ఉన్నాయని తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఫాం పాండ్స్, బోర్ వెల్స్ రీచార్జ్ పనులు చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ, ప్రజల బోర్ వెల్స్ రీచార్జ్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. బోర్ వెల్స్ రీచార్జ్ తో భూగర్భ జలాలు పెరిగి నీటి ఇబ్బందులు దూరమవుతాయనే విషయాన్ని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు.

## మెడికల్ బోర్డులో అన్యాయం - హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీల నిరసన

**దరఖాస్తు చేసిన ప్రతి కార్మికుడ్ని అన్‌ఫిట్ చేయాలి**
**- రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య.**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** సింగరేణిలో ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డులో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ హింద్ మజ్దూర్ సభ ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు, టీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు ఈ నిరసన చేపట్టారు. జైపూర్ మండల్ ఇందారం వన్ ఎ, ఇందారం ఓసీపీ గనుల వద్ద హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య మాట్లాడుతూ, గత 30 నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల దరఖాస్తు చేసుకున్న సుమారు 2000 మంది కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. సర్వీసు పూర్తి కావస్తుండటంతో కార్మికులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి విడత బాయి బాటకు వచ్చిన కల్వకుంట్ల కవితను కలిసి కార్మికులు తమ బాధలు ఏడుస్తూ వెల్లడించారు. స్పందించిన కవితక్క, జూలై 20లోపు మెడికల్ బోర్డు నిర్వహించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని యాజమాన్యాన్ని హెచ్చరించారు. దీంతో దిగివచ్చిన యాజమాన్యం అట్టహాసంగా బోర్డు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. కానీ కేవలం 120 మంది కార్మికులను మాత్రమే బోర్డుకు పిలిచి అందులో 24 మందిని మాత్రమే మెడికల్ అన్‌ఫిట్ చేసింది. ఇది దరఖాస్తు చేసుకున్న 2000 మంది కార్మికులకు తీవ్ర అన్యాయం అని సారయ్య మండిపడ్డారు. హెచ్ఎంఎస్ డిమాండ్లు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని మెడికల్ అన్‌ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గత 30 నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలు విఫలమయ్యాయని, ప్రభుత్వం కూడా కార్మికులకు మొండిచేయి చూపిస్తోందని విమర్శించారు. పాత పద్ధతిలో నెలలో రెండుసార్లు మెడికల్ బోర్డులు నిర్వహించాలని, లేకుంటే కవితక్క ఆమరణ నిరాహార దీక్ష చేయక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలను గనుల వద్ద నిలదీయాలని హెచ్ఎంఎస్ పక్షాన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సెంట్రల్ ఉపాధ్యక్షులు మీస కొమురయ్య, దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, ఎస్కే వలి, తన్వీర్, కండె సమ్మన్న, దస్తగిరి, రెహమాన్, కొట్టే సురేష్, కొల్లూరు శ్రీను తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా భీమారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆయన ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పనితీరును సమీక్షించారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు,పరిధిలోని గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు,ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, నేరస్తుల ఇళ్లను తరచూ తనిఖీ చేయడంతో పాటు వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి, ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం

**చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలి**

**సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి.**




**రాజన్న సిరిసిల్ల 21:** డ్రగ్స్, గంజాయి వంటి మాధకద్రవ్యాలు, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి విద్యార్థులకు సూచించారుమంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి నిర్వహించారు.ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మవద్దని సూచించారు.ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డు ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగించడం, మైనర్లు వాహనాలు నడపకుండా ఉండడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, నైతిక విలువలు, చట్టాల పట్ల గౌరవం మరియు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రాహుల్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు రోడ్డు భద్రత

# చర్యలను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో రోడ్డు భద్రతకు సంబంధించిన అన్ని చర్యలను సమర్థవంతంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి డి.సి.పి. ఎ.భాస్కర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై అనుమతించిన లే-బైలు, వే-సైడ్ సౌకర్య కేంద్రాలు మినహా ఇతర ప్రాంతాలలో భారీ, వాణిజ్య వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నిషేధిస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దాబాలు, హోటళ్లు, వాణిజ్య సంస్థల సమీపంలో అక్రమంగా నిలిపే భారీ వాహనాల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నందున ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, రహదారులపై ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ వీధి దీపాలు, సి.సి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ కంట్రోల్ చర్యలు, రంబుల్ స్ట్రిప్‌లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఇందారం వంతెన నుంచి గోదావరి వంతెన వరకు వీధి దీపాల ఏర్పాటు, ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నిర్వహణ, యూ-టర్న్‌ల పున: వ్యవస్థీకరణ, రహదారుల షోల్డర్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. రహదారుల పర్యవేక్షణ కోసం అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ, జి.పి.ఎస్. ఆధారిత నిఘా వ్యవస్థలను వినియోగించి ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి ఈ-చలాన్ వ్యవస్థతో అనుసంధానం చేయాలని, అత్యవసర పరిస్థితులలో తక్షణ వైద్య సేవలు అందించేందుకు



ప్రతి 75 కిలోమీటర్లకు అంబులెన్స్, రికవరీ వాహనం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి హక్కు పరిధిలో కొత్త దాబాలు, వాణిజ్య నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదని, ఇప్పటికే ఉన్న అనధికార నిర్మాణాలను తొలగించి రహదారుల భద్రతకు ఆటంకం కలిగించే ఆక్రమణలను నివారించాలని సూచించారు. రహదారుల సమీప భూవినియోగాన్ని నిబంధనల ప్రకారం నియంత్రించి ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను అరికట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, గ్రామాలు, పట్టణాలలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలలో బాధ్యత పెంపొందించాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.

డి.సి.పి. మాట్లాడుతూ రహదారి భద్రతను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హైవే సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్‌లోడ్ వాహనాలు, అక్రమ పార్కింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర డ్రైవ్‌లు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రాహ్ వీర్ పథకం గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని సూచిస్తూ, రోడ్డు ప్రమాద బాధితులను ప్రమాదం జరిగిన తొలి గంటలో సమీప ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రం అందజేస్తుందని తెలిపారు. ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రజలు భయపడకుండా ముందుకు రావాలని, సమయానికి అందించే సహాయం అనేక ప్రాణాలను కాపాడగలదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా, జాతీయ రహదారుల, రోడ్లు భవనాల, పోలీసు శాఖల అధికారులు, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో కిషన్ నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల

**పెచ్చులు ఊడిపోతున్నా పట్టించుకోని అధికారులు**



**రంగారెడ్డి21 :** షాద్‌నగర్ నియోజకవర్గ పరిధి కిషన్ నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాణభయంతో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. పైకప్పు, గోడలు దెబ్బతినడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే ఆందోళన నెలకొంది.నాలుగు రోజుల క్రితం పాఠశాలలోని ఒక గదిలో పైపెచ్చు ఊడి ఆయమ్మ మెడపై పడటంతో ఆమె గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన ఘటనచోటుచేసుకుంది. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు పలుమార్లు జరిగినట్లు స్థానికులు తెలిపారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు శాశ్వత చర్యలు చేపట్టకపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షం పడితే గది బయటే...సాధారణంగా వర్షం పడితే విద్యార్థులు తరగతి గదుల్లోనే ఉంటారు. కానీ కిషన్ నగర్ పాఠశాలలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. వర్షం పడిన సమయంలో పైపెచ్చులు ఊడిపడే ప్రమాదం ఉండటంతో విద్యార్థులను గదుల నుంచి బయటకు పంపాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా వర్షపు నీరు గదుల్లోకి చేరి విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది.పాఠశాల ఆవరణలో కోతుల బెడదపాఠశాల ఆవరణలో తరచూ కోతులు సంచరిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్న భోజనం లేదా విరామ సమయంలో బయటకు వచ్చినప్పుడు కోతులు వెంటపడుతున్నాయని విద్యార్థులు తెలిపారు. కోతుల బెడద నుంచి తమను రక్షించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తల్లిదండ్రుల ఆవేదన"ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు" అనే నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నామని, కానీ ఇప్పుడు ప్రతిరోజూ ప్రాణభయంతోనే పిల్లలను పంపాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో చదువు చెప్పడం ప్రమాదకరమని, వెంటనే నూతన పాఠశాల భవనం నిర్మించి విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించిన ఎంసీపీఐయు



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని ఎంసిపిఐయు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ నుంచి నిర్వహించిన చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, విచక్షణారహితంగా దాడులు జరపడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ ఘటనను ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నించడం నేరమా -- జవాబు కోరడం పాపమా? అంటూ ఆయన ప్రశ్నించారు. దేశ విద్యా వ్యవస్థలో పారదర్శకత, పరీక్షల నిర్వహణలో న్యాయం, జవాబుదారీతనం కోరుతూ విద్యార్థులు గత 20 రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని విమర్శించారు. సమస్యను సంభాషణ ద్వారా పరిష్కరించాల్సిన చోట బలప్రయోగం చేయడం ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తుందని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని, ఆ హక్కును లాఠీలు, బాష్పవాయు గోళాలతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పార్టీ డిమాండ్ చేసింది. అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత




**చిట్వేలి 21:** మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రైల్వే కోడూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సి. చంద్ర శేఖర్ అన్నారు. మంగళవారం రైల్వే కోడూర్ మండల రెవిన్యూ అధికారి కార్యాలయం ఆవరణలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు, ఇతర నేరాలకు గురైన వెంటనే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, చట్టం మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించరాదని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ మాధ్యమాల్లో ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని, విద్యను, కుటుంబ జీవితాన్ని మరియు భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహిళలు ప్రయాణాల సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో కుటుంబ సభ్యులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, వాహనం నంబర్‌ను నమోదు చేసుకోవడం, అవసరమైతే లైవ్ లొకేషన్‌ను షేర్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్, 181 మహిళల హెల్ప్‌లైన్, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల రెవిన్యూ అధికారి అమర్నాథ్, వెలుగు ఏపిఎం వసుందర, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మలా దేవి, కోడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ సంధ్య, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నియంత్రణలో అన్ని శాఖలు భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ప్రతి నెల రహదారి భద్రత కమిటీ సమావేశాలు**

**లారీ డ్రైవర్లకు కంటి అద్దాల పంపిణీ**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి జూలై 21:** జిల్లాలో జాతీయ రహదారులపై ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ కె. హరిత తెలిపారు. ప్రతి నెలా జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురయ్యే బ్లాక్‌స్పాట్లను గుర్తించి తక్షణ భద్రతా చర్యలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీ నితికా పంత్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరిత మాట్లాడుతూ జిల్లాలో 52 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉందని, ప్రమాదాల నివారణకు రవాణా, పోలీసు, రహదారులు-భవనాలు తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. జాతీయ రహదారిపై పెట్రోలింగ్ వాహనాలు, అంబులెన్సులను అందుబాటులో ఉంచి ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులకు వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనదారుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు సీట్‌బెల్ట్, హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలను ప్రతి నెల నిర్వహించాలని, టాస్క్‌ఫోర్స్ కమిటీల ద్వారా బ్లాక్‌స్పాట్లను గుర్తించి వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.సమీక్ష అనంతరం లారీ డ్రైవర్లకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీ సీజ్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిజూలై 21:** మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కాచనపెల్లి పెద్దవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్, జేసీబి లను సీజ్ చేసినట్లు చెన్నూర్ టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. సోమవారం వేకువజామున పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో కాచనపెల్లి పెద్దవాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి అదే గ్రామనికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ నరిగే పున్నం, ఇసుక తోడేందుకు ఉపయోగించిన జేసిబి డ్రైవర్ ఎడ్ల సంపత్ లను పట్టుకొని విచారించి వారిపై కేసునమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తామని సిఐ హెచ్చరించారు

# ప్రజా భద్రతే లక్ష్యం

## పోలీసింగ్‌లో ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలం

## సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్ 21:** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మంగళవారం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల అవగాహన, రోడ్డు భద్రత, పోలీసింగ్ బలోపేతానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదట ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా నిఘా వ్యవస్థను ప్రారంభించిన సీపీ, గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. నేటి మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసిన సీపీ, హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పోలీస్-ప్రజల సమన్వయంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందుకుంట ఎస్సై ఎం. క్రాంతికుమార్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో ఇంటికి దరఖాస్తులు..

**హైదరాబాద్, జూలై 21:** కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇండ్లు' పథకానికి శ్రీకారం చుట్టింది. మొదటి విడతగా గుర్తించిన 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి 480 చొప్పున మొత్తం 7,680 ఫ్లాట్లను 10 అంతస్తుల భవనాల్లో నిర్మించనున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఒక్కో ఫ్లాట్ 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండనుండగా, దీని నిర్మాణ వ్యయం రూ. 11 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 5 లక్షలను ప్రభుత్వం ఉచిత సబ్సిడీగా ఇవ్వగా, మిగిలిన రూ. 6 లక్షలను లబ్ధిదారులు నాలుగు విడతల్లో చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఇళ్లకు జులై 21 నుండి ఆగస్టు 10 వరకు తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్, మీ-సేవ లేదా వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ. 100, ఈఎమ్‌డీ కింద రూ. 10,000 చెల్లించాలి. లాటరీలో ఇల్లు రాని వారికి ఈఎమ్‌డీ సొమ్మును వెంటనే రీఫండ్ చేస్తారు. గత 10 ఏళ్లుగా నగరంలో నివసిస్తూ, సొంత ఇల్లు లేని రూ. 6 లక్షలలోపు వార్షిక ఆదాయం ఉన్నవారు మాత్రమే దీనికి అర్హులు. లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చే ఈ ఇళ్లను 10 ఏళ్ల వరకు విక్రయించేందుకు వీల్లేదు. కాగా, ప్రభుత్వం నిర్వహించిన పోటీలో 'ఇందిరమ్మ ఇండ్లు' అనే పేరే బాగుందని, దానినే కొనసాగించాలని సూచించిన నకిరేకల్‌కు చెందిన కొండా నాగరాజుకు మంత్రులు రూ. లక్ష బహుమతి చెక్కును అందజేశారు. వచ్చేఏడు బోనాల నాటికి ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు అందజేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**ఆత్మకూరు21:** ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ దీక్ష కు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ సిఐటియు ఆత్మకూర్ పట్టణ కార్యదర్శి రామ్ నాయక్ ఎస్ఎఫ్ఐ కే సాయికుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ర్యాలీ నిర్వహిస్తూ నీట్ పేపర్ లీకేజీ కి భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని అలాగే గత 21 రోజులుగా డిల్లీ లో సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష కు కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు సోమవారం నాడు స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కేజీ రోడ్డు నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నిరసన తెలపడం జరిగిందని వారు అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హయంలో వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఒక్క నీట్ పేపర్ వరసగా లీకేజీ అవుతుందని అన్నారు. ఔం అసమర్థత స్పష్టంగా కనపడుతున్నది ఇది బీజేపీ జేబు సంస్థలాగా పని చేస్తుందని అన్నారు. ఎన్నో వేల, లక్షల మంది విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కలను నిరాశ కలిగించేలా చేశారన్నారు వారు అన్నారు. పేపర్ లీకేజీ వల్ల అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఇవన్ని కేంద్ర ప్రభుత్వ హత్యలే అన్నారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయాలని నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని




గత 21 రోజులుగా పర్యావరణవేత్త సామాజిక కార్యకర్త సోనం వాంగ్చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. సోనం వాంగ్ చుక్ కి ఏమి జరిగినా అది కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది అన్నారు. ఇప్పటికే సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ప్రమాదకర స్థితిలో ఉన్నదని ప్రభుత్వం స్పందించి ఆయనతో చర్చలు జరపాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని దీనికి ప్రభుత్వం స్పందించి ఆయన దీక్షను విరివింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా మరియు రాష్ట్ర,దేశవ్యాప్తంగా వేల మంది విద్యార్థులతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ఇంటి ముట్టడైన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ నాయకులు అక్మల్, వెంకటేష్, బన్నీ, కైఫ్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గంగ ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల చేసిన మైదుకూరు ఎమ్మెల్యే బద్వేలు టీడిపి ఇన్చార్జ్

**బద్వేలు 21:** మైదుకూరు నియోజకవర్గం, బి.మఠం మండలం పరిధిలోని బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ ద్వారా మంగళవారంనీటిని విడుదల చేసిన మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ , బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఢ ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కాలవ ద్వారా నీటి విడుదలతో బద్వేలు నియోజకవర్గంలోని అన్ని మండల ప్రాంతాల రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడి పంటలు సమృద్ధిగా పండుతాయని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. రైతులు విడుదలైన నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని అధిక



దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు బిగ్ రిలీఫ్..

## జీఎస్టీ తగ్గింపుపై ఏపీ సర్కార్ కీలక ముందడుగు!

**న్యూఢిల్లీ, జూలై 21:** రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇదే అంశంపై ఏపీ మంత్రులు తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌తో చర్చించారు. ప్రస్తుతం ముడిపొగాకుపై అమలు చేస్తున్న 40శాతం జీఎస్టీ కారణంగా చాలా మంది రైతులు నష్టపోతున్నారని.. దీన్ని 28 శాతానికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీ పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకువెళ్లింది ఏపీ మంత్రులు ఎంపీల బృందం.. ముడి పొగాకు (ఊబాఔ 2401)పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (ఊబాఔ 2401)కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఈఅఎ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయులు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పోర్ట్ పరిసరాల్లో 'ఔ ఐ111' షూటింగ్

**కాకినాడ, జూలై 21:** నటసింహం, స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతున్న తన తాజా చిత్రం 'ఔఃఐ111' షూటింగ్‌లో ప్రమాదానికి గురయ్యారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసర ప్రాంతాల్లో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మంచు మనోజ్‌తో కలిసి ఒక హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ అనుకోకుండా కాలుజారి కిందపడటంతో ఆయన మోకాలికి స్వల్ప గాయమైంది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే చిత్ర యూనిట్ సభ్యులు షూటింగ్‌ను అక్కడికక్కడే నిలిపివేసి, ఆయనను తక్షణ చికిత్స కోసం సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని వైద్యుల బృందం బాలకృష్ణకు ప్రాథమిక చికిత్స అందించడంతో పాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను పూర్తి చేసింది. ఈ గాయం చాలా స్వల్పమైనదేనని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే, త్వరగా కోలుకోవడానికి కొన్ని రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు వైద్యులు సూచించారు.

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ విజయం తర్వాత బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండవ చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. కాకినాడ షెడ్యూల్‌లో రిస్కీ యాక్షన్ దృశ్యాలను తెరకెక్కిస్తున్న సమయంలో ఈ అనుకోని సంఘటన జరిగిందనే వార్త సోషల్ మీడియాలో వ్యాపించడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా స్థిరంగా ఉందని, ఆసుపత్రి నుంచి త్వరలోనే డిశ్చార్జ్ అయి తిరిగి కోలుకుంటారని సమాచారం.

# నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై సీబీఐ దర్యాప్తు వేగంగా జరుగుతోందన్న రఘునందన్ రావు

**న్యూఢిల్లీ, జూలై 21**: నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం అత్యంత బాధాకరమని, అయితే ఈ అంశంపై ఇప్పటికే సీబీఐ దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. నీట్‌తో పాటు ఏ ప్రజా సమస్యపై అయినా పార్లమెంట్‌లో సమగ్రమైన సమాధానం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే పార్లమెంట్ సమావేశాలు కేవలం నిబంధనల ప్రకారమే సాగుతాయని, విపక్షాల ఆలోచనలకు అనుగుణంగా జరగవని తేల్చిచెప్పారు. జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి ఫొటోలు దిగాలనే ఉద్దేశంతోనే విపక్షాలు సభను వాయిదా వేయిస్తున్నాయని ఆయన విమర్శించారు. సభా నిబంధనల ప్రకారం నీట్ అంశంపై చర్చించేందుకు స్పీకర్ అంగీకరించినప్పటికీ, జీరో అవర్‌ను రద్దు చేసి ఇప్పుడే చర్చ పెట్టాలంటూ విపక్షాలు పట్టుబట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహించి ఫలితాలు కూడా వెల్లడించామని గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో చట్టసభను ముట్టడిస్తామంటే ఏ ప్రభుత్వమైనా భద్రత దృష్ట్యా నిరసనకారులను అడ్డుకుంటుందని, దానిని వివాదం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. అలాగే అయోధ్య విరాళాల చోరీ ఉదంతంతో బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సంబంధం లేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఈ చోరీ కేసుపై సిట్ లోతుగా విచారణ జరుపుతోందని తెలిపారు. ఆలయంలో పనిచేసే ఒక వ్యక్తి దురాశతో చేసిన తప్పును తీసుకొచ్చి ఒక పార్టీకి ఆపాదించడం దుర్మార్గమని మండిపడ్డారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు రాబోతున్నందునే, రాజకీయ లబ్ధి కోసం విపక్షాలు బీజేపీపై లేనిపోని ఆరోపణలు గుప్పిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ తీసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్

**సి.బెళగల్, జూలై 21:** "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా సి.బెళగల్, కంబదహల్ గ్రామాల్లో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. మల్లేష్ కుమార్ మాట్లాడారు. పంటల బీమా, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు విశిష్ట సంఖ్య) చేయించుకోవాలని సూచించారు. నమోదు కోసం ఆన్‌లైన్-1బి, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకుని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో పత్తి పంటలో ప్రస్తుతం పురుగుల ఉధృతి లేనందున పురుగుమందులు పిచికారీ చేయకుండా, అవసరమైన ఎరువులు మాత్రమే వేయాలని రైతులకు సూచించారు. అలాగే పత్తి పంట బీమా నమోదు ఈ నెల 31 వరకు, వరి పంట బీమా నమోదు ఆగస్టు 15 వరకు కొనసాగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గంజహళ్లి గ్రామా అభివృద్ధిని కాదు అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకుంటాం

## గోనెగండ్ల వైసీపీ

గోనెగండ్ల 21: కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మండలకేంద్రమైన గోనెగండ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నీయోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాఖమేరకు మండలనాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చెర్మెన్ మన్సూర్, మహేష్ రెడ్డి, తోలు రాముడు మల్లేష్ మాట్లాడుతూ గత వారం క్రితం గంజహళ్లి గ్రామ చెరువును పరిశీలించిన రాజీవ్ రెడ్డి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని మాట్లాడిన మాటలకూ టీడీపీ నాయకులు ఏమి మాట్లాడాలో తెలియక అనవసరంగా రాజీవ్ రెడ్డిని విమర్శిస్తున్నారని. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ప్రజలకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని విమర్శించారు. రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు సూపర్ సిక్స్ హామీల పేరుతో మోసపోయారని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ



హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, 2029 ఎన్నికల్లో ప్రజలు మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గంజహళ్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణంలో అరుదైన ఘటన

**హైదరాబాద్21:** బల్కంపేట రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఉత్సవాలకు హాజరైన సీఎం రేవంత్రెడ్డి సతీమణి గీతారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒకరికొకరు మర్యాదపూర్వకంగా పూలదండలు వేసుకొని ఆత్మీయతను చాటుకున్నారు. ఈ అరుదైన క్షణం అక్కడ ఉన్న భక్తులు, నాయకుల దృష్టిని విశేషంగా ఆకట్టుకుంది. తరువాత వారంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460